ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం, డిసెంబర్ 27, 2025 పేజీలు: 6




# అవి పర్మిట్ రూములా.. లేక బార్లు..?

## సమయపాలన లేని పర్మిట్ రూములు
## రాత్రి పదిన్నర గంటలు అయినా మూయని వైనం

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 26. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పర్మిట్ రూముల నిర్వాహకులు ఇష్ట రీతిన వ్యవహరిస్తున్నారు. ఉదయం 10 గంటలకే ప్రారంభించి రాత్రి 10:30 గంటలు అయిన మూయడం లేదు సంబంధిత శాఖ అధికారుల అలసత్వమో? లేక పర్యవేక్షణ లేకపోవడం తెలియదు గాని జిల్లా వ్యాప్తంగా పర్మిట్ రూమ్ నిర్వాహకులు ఇష్ట రీతిన వ్యవహరిస్తున్నారు. బార్‌కు వెళ్తే ఎక్కువ మొత్తంలో డబ్బు ఖర్చు అవుతుందని వైన్ షాప్ పర్మిట్ రూమ్ కి వెళ్లినా మందు ప్రియులకు వైన్ షాపుల యాజమాన్యం షాక్ ఇస్తున్నారు.వాటర్, తినుబండారాలు, గ్లాసులు అధిక ధరలకు అమ్ముతున్నారు. వైన్స్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా పర్మిట్ రూములు ఏర్పాటు చేసి మందుబాబుల జేబులకు

-మిగతా 2లో..

# సర్కారు సొమ్ముతో రైస్ మిల్లర్ల వ్యాపారం



భిక్కనూర్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)
సర్కారు సొమ్మతో రైస్ మిల్లర్ల వ్యాపారం కోట్ల రూపాయల సీఎంఆర్ లెక్కకు సరి చేసుకోవడం పరిపాటిగా రైస్ మిల్లుల వ్యాపారస్తులు చేస్తున్న బాగోతం థాయిలాలకు అలవాటు

-మిగతా 2లో..



- -కోట్ల రూపాయల సీఎంఆర్..?
- -సీఎంఆర్ వద్ద వ్యవహారం ఎక్కడ ..?
- -రోజు రోజుకు ఒక్కో వ్యవహారం
- - సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.
- - పిడిఎస్ రైస్ తో లెక్కలు సరి..?
- - రైతుల వద్ద కొనుగోలు సర్కారుకు లెక్కలు
- - ప్రైవేట్ కొనుగోలు ఆ మిల్లులు ఎందుకు..?
- - నేరుగా రైతుల వద్ద నుండి కొనుగోలు దగా

# బాలికపై లైంగిక దాడి.

## యువకుడిపై పోక్సో కేసు నమోదు



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్26(ప్రజాజ్యోతి):**
బాలికకు మాయమాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడిన యువకుడిపై పోక్సో కేసు నమోదైన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(15) మండల కేంద్రంలోని పాఠశాలలో

-మిగతా 2లో..

## కరెంట్ షాక్‌తో రైతు మృతి



2లో

# అవి పర్మిట్ రూములా.. లేక బార్లు..?

చిల్లు పెడుతున్నారు. కొన్ని వైన్స్‌లను చూస్తే ఏకంగా బార్లను తలపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములు ఏర్పాటు చేసి రూ.లక్షలు గడిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా నాసిరకమైన తినుబండారాలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతోపాటు శుభ్రత పాటించకపోవడంతో పర్మిట్ రూమ్‌లో చెత్త కుప్పలను తలపిస్తున్నాయి.

**పర్మిట్ రూములతో ఇష్టారాజ్యం..?**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయినప్పటి నుంచి వైన్ షాపుల వద్ద పర్మిట్ రూములకు అనుమతినిచ్చింది. ఈ అనుమతులను అదునుగా భావించిన వైన్ షాప్ యాజమాన్యాలు హోటల్ స్థాయిలో రూములను ఏర్పాటు చేసి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం 100 గజాల స్థలంలోనే వైన్ షాప్ తో పాటు పర్మిట్ రూమ్ నిర్మాణం ఉండాలి. కానీ అందుకు భిన్నంగా కొన్ని ప్రాంతాలలో ఏకంగా 300 నుంచి 400 గజాల స్థలంలో పర్మిట్ రూములను ఏర్పాటు చేశారు. దీంతోపాటు ఇష్టారాజ్యంగా అధిక ధరలకు తినుబండారాలను అమ్ముతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టేబుళ్లు, కుర్చీలతో పాటు అన్ని రకాల మాంసాహార, శాకాహార వంటలను విక్రయిస్తున్నారు.

**మందుబాబుల జేబులకు చిల్లు..?**

వైన్ షాప్ యాజమాన్యమే తనకు నచ్చిన వ్యక్తులకు పర్మిట్ రూములను అప్పగిస్తున్నారు. పర్మిట్ రూములలో తినుబండారాలను విక్రయించుకోవడానికి రోజుకు రూ.1800 నుంచి రూ.2వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో పర్మిట్ రూమ్ యాజమాన్యం అధిక రేట్లకు అమ్మకాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రూ.13 వాటర్ బాటిల్‌ను రూ.25కు, ఒక రూపాయి గ్లాసును రూ.5 లకు విక్రయిస్తున్నట్లు మందుబాబులు వాపోతున్నారు. దీంతోపాటు తినుబండారాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వైన్ షాపులలోని పర్మిట్ రూములలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎలాంటి పర్యవేక్షణ చేయకపోవడంతో నాసిరకం ఆహార పదార్థాలు ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాసిరకం నూనె, మసాలాలు వాడుతున్నట్లు పలువురు వాపోతున్నారు. దీంతోపాటు మద్యం సేవించిన వారు వదిలి వెళ్లిన ఆహార పదార్థాలు, వాటర్ ప్యాకెట్లు, గ్లాసులు, మందు సీసాలు చిందరవందరగా పడి ఉండి పర్మిట్ రూములు దుర్గంధం వెదజల్లుతున్నాయని మందుబాబులు పేర్కొంటున్నారు. హోటల్‌ను తలపించే విధంగా రూములు ఏర్పాటు చేసినప్పటికీ కనీస మరుగుదొడ్ల వసతులు కల్పించకపోవడంతో మందుబాబులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**పర్యవేక్షణ కరువు..?**

ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు నెలనెలా మామూళ్లతో పర్మిట్ రూముల వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధిక ధరలకు విక్రయాలు చేపడుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. నెలాఖరుకు తమ మామూళ్లు వస్తుండటంతో ఎక్సైజ్ శాఖ, పోలీస్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు..? వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పర్మిట్ రూములపై నిఘా ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మందు ప్రియులు కోరుతున్నారు.

# సర్కారు సొమ్ముతో రైస్ మిల్లర్ల వ్యాపారం

పడిన అధికార యంత్రాంగం,

తనిఖీలతో సరిపెడతారా..?

అక్రమార్కులపై చర్యలు తీసుకుంటారా లేదా ఎందుకు మరి ఆ రైస్ మిల్లుల పై అమిత ప్రేమ జిల్లాలో రైస్ మిల్లర్ల అక్రమాలకు అడ్డేలేదు. కోట్ల రూపాయల సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్)ను మిల్లర్లు స్వాహా చేస్తున్నారు. అనే అనుమానాలు సర్వత్రం వ్యక్తమవుతున్నాయి. రైస్ మిల్లు వ్యవహారం జిల్లా వ్యాప్తంగా సంచలనం దుమారం లేపుతున్న మిల్లర్లు ఈ విషయంలో నిమ్మకు నేరెత్తిన అధికార యంత్రాంగం, స్వలాభం కోసం వ్యాపారం ఇంత దిగజారి రైతు నడ్డి విరిచడం అంతేగాక సర్కార్కు కూడా నష్టం వాటిల్లిన పట్టించుకోని వైనం ఎందుకో..?
ఆ విషయంలో ఉన్నతాధికారులు రాష్ట్ర స్థాయిలో విజిలెన్స్ అధికారులను నియమించి రైస్ మిల్లులో విస్తృతంగా తనిఖీ చేపట్టి మాయమైన వడ్ల విషయంలో నివేదికను తయారు చేసి రాష్ట్ర అధికారులకు పంపించాల్సిన విషయంపై సందిగ్ధత స్పష్టత లేదు? కొన్ని రైస్ మిల్లులలో ధాన్యం ప్రభుత్వం కేటాయించినప్పటికీ సరైన లెక్కలు చూపక పక్క దారిన వడ్లు అమ్ముకొని, కొందరు ఏకంగా బియ్యం ప్రైవేట్ గా అమ్ముకొని సర్కార్కు కు అప్పజెప్పాల్సిన లెక్కలు తారుమారు చేయడం లో మిల్లర్లు ముందు జాగ్రత్తగానే ఉన్నట్టు సమాచారం అంతేగాక రోజురోజుకు నూతన రైస్ మిల్లులను పర్మిషన్ల కోసమని కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న వైనం అంతేగాక ఒక రైస్ మిల్ పై వేటుపడితే ఆ యొక్క రైస్ మిల్ పేరు మార్చి మరొక పేరు పైన లైసెన్స్ తీసుకోవడం మరి ఆ రైస్ మిల్ పై ధాన్యాన్ని సేకరించడం తదుపరి పక్కదారి పట్టించడం ఇట్లాంటి రైస్ మిల్లుల యజమానులపై చర్యలు దాఖలాలు లేవు సీఎంఆర్ వడ్ల విషయంలో పూర్తి వ్యవహారాలు వెల్లడించాలని రైస్ మిల్లు నిర్వాహకులకు నోటీసులు సైతం జారీ చేసినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో అధికారులు చెప్పిన లెక్కలు ఎంతవరకు నిజామా?

ఏకంగా కొందరు రైస్ మిల్లర్లు..!

జిల్లాలో కొన్ని రైస్ మిల్లు పై వేటుపడిన విషయం వాళ్లు వెంటనే తేలుకొని ప్రైవేటు వ్యాపారం ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న రేటు 2387 కు బదులుగా 100 ఎక్కువ చెల్లించి రైతుల వద్ద నుండి నేరుగా కొనుగోలు చేసిన వైనం కూడా కొందరు రైసుమిల్లులు చేశారు అని సమాచారం? ముఖ్యంగా వేటు పడిన రైస్ మిల్లులు పూర్తి ధాన్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సిన సరుకు విలువ చెల్లించకుండా దందాను కొనసాగిస్తున్నారు. అంతేకాదు వెటు వేసిన రైస్ మిల్లులు కూడా ధాన్యాన్ని దింపుకుంటాం పంపించండి. మేము బియ్యం యధావిధిగా ప్రభుత్వానికి అప్పజెప్తాం అనే వాస్తవం ఎంతవరకు నిజం.

రైతుల వద్ద కొనుగోలు దారుణం..!

పచ్చిధాన్యం సుమారు 1800 నుండి 1900 వరకు ధర చెల్లించి తీసుకున్న వైనం అయినా కానీ క్వింటాలుకు సుమారు 3 నుండి 6 కిలోలు కట్ చేయడం అంతేగాక కర్త సంచికి కిలో కట్ చేయడం ఏకంగా క్వింటాల్కు 7 నుంచి 8 కిలోలు రైతుకు తెలవకుండా దోపిడీ చేస్తున్న వైనం. అంతేగాక ఇలా కొనడం వెనుక ఆంతర్యం అంతా ఇంత కాదు ఏకంగా పెద్ద మొత్తంలోని దందా నడుపుతున్న వ్యవహారం ముఖ్యంగా బాయిల్డ్ రైస్ మిల్లులు వారికి ఎలాంటి నష్టం లేదు. వాళ్లు ఎలాగో ధాన్యాన్ని ఉడకబెట్టాలి తదుపరి నూర్పిడి చేసి బియ్యం గా మార్చాలి. ఈ విషయం లో పచ్చిధాన్యం కొనుకుంటున్నా మిల్లులు రైతుని ఎంత నడ్డి విరుస్తున్నాయో చెప్పకనే చెప్పవచ్చు.

ప్రభుత్వం వీటి పైన స్పష్టత ..?

ముఖ్యంగా జిల్లా కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లులకు ట్రేడ్, నాన్ ట్రేడ్, లైసెన్స్ ఇచ్చారు. అందులో ట్రేడ్ వాళ్లకు ప్రభుత్వం నుండి ధాన్యాన్ని సప్లై చేసి నేరుగా ఆ రైస్ మిల్లు నుండి బియ్యాన్ని ప్రభుత్వం సేకరిస్తుంది ఇందుకుగాను ప్రభుత్వమే ధాన్యం ఇచ్చి కొనుగోలు విషయంలో కిలో 28 రూపాయల నుండి ట్రాన్స్పోర్ట్ తో కలుపుకొని 32 రూపాయలు చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేస్తే ఈ యొక్క బియ్యం దాన్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేస్తారు.

రైస్ మిల్లుల చేతివాటం..!

ముఖ్యంగా రైస్ మిల్లులు ప్రభుత్వ కేటాయించిన ధాన్యాన్ని పక్కదారి పట్టించి ఆ యొక్క లోటును భర్తీ చేయడానికి చిల్లర వ్యాపారంగా గ్రామాలలో రేషన్ బియ్యం కొని వాటిని స్టాక్ చేసి మళ్లీ రీసైకిల్ పేరుతో రైస్ మిల్ ద్వారా ప్రభుత్వానికి భారీ పెద్ద మొత్తంలో అప్పజెప్పున్న వైనం. ఈ తతంగం అక్కడక్కడ పట్టుబడిన రేషన్ బియ్యం అని విజిలెన్స్ వాళ్ళు కేసులు చేస్తున్న వైనం తెర వెనుక రైస్ మిల్లులు మాత్రమే పెద్ద మొత్తంలో కుంభకోణానికి పాల్పడుతున్న పట్టించుకోని అధికార యంత్రాంగమని సవివరంగా మేధావి వర్గం భావిస్తుంది.

# బాలికపై లైంగిక దాడి.

పదవ తరగతి చదువుతుంది.నవంబర్ 29 తేదీన ఆ బాలిక తన ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా వెళ్లిపోవడంతో బాలిక తల్లి డిసెంబర్ 01 తేదీన బాలిక తప్పిపోయినట్లు,అలాగే మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలుడిపై అనుమానం ఉన్నట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా,మిస్సింగ్ కేసు కింద కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామని ఆయన తెలిపారు.విచారణలో భాగంగా పలు ప్రాంతాల్లో బాలిక ఆచూకీ కోసం గాలించిన ఆచూకీ లభించలేదన్నారు. అయితే వీరిద్దరూ కలిసి హైదరాబాద్ లో ఉంటున్నారని సమాచారంతో ఈనెల 24 న హైదరాబాద్ లోని హాయత్ నగర్ వద్ద బాలికను గుర్తించి తీసుకు వచ్చి జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రానికి తరలించామని తెలిపారు. భరోసా కేంద్రంలో బాలికను విచారించగా రెండు సంవత్సరాలుగా యువకుడు(17)తో పరిచయం కొనసాగుతుందని,మాయమాటలు చెప్పి పలుమార్లు అత్యాచారం చేసాడని ఆమె వాంగ్మూలం మేరకు బాలుడిపై పోక్సో కేసు నమోదు చేసి పరారీలో ఉన్న బాలుడి కోసం గాలించగ శుక్రవారం ఇంటి వద్ద ఉన్నాడన్న సమాచారం మేరకు బాలుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## కరెంట్ షాక్‌తో రైతు మృతి

రాజంపేట డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)

రాజంపేట మండలం సిద్ధాపూర్ గ్రామానికి చెందిన రైతు పట్నం గోపాల్ (45) శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఉదయం సుమారు 11 గంటల సమయంలో తన వ్యవసాయ భూమి వద్ద ఉన్న బోరు మోటర్‌ను పరిశీలిస్తున్న క్రమంలో కరెంట్ వైర్ నుంచి షాక్ తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య పట్నం లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రాజంపేట ఎస్సై రాజు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సీఎం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మద్దేల బాగయ్య

**సదాశివనగర్ డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు మద్దేల భాగయ్య, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేంనరేందర్ రెడ్డి ప్రజాసేవలో విశేష అనుభవంతో రాష్ట్ర అభివృద్ధికి కీలక సూచనలు అందిస్తూ ప్రభుత్వానికి బలంగా నిలుస్తున్నారని కొనియాడారు.
సామాజిక న్యాయం, సంక్షేమ పథకాల అమలులో ఆయన పాత్ర ప్రశంసనీయమని, ముఖ్యంగా వెనుకబడిన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల సంక్షేమానికి ఆయన చేస్తున్న కృషి మరింత మందికి ఆదర్శంగా నిలుస్తుందని మద్దేల బాగయ్య పేర్కొన్నారు.
వేంనరేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని అన్నారు



## గండివేట్ లో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో మాజీ జెడ్పిటిసి తానాజీ రావు సందేశం





**గాంధారి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గండివేట్ గ్రామ ఉపసర్పంచ్‌గా పెద్ది కాశీరం శు క్రవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందరరేగా ఆయనతో పాటు 8 మంది వార్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి తమ విధులను ప్రారంభించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉపసర్పంచ్ పెద్ది కాశీరం, వార్డు సభ్యులకు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఈ సందరరేగా పలువురు నేతలు సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాంధారి మాజీ జెడ్పీటీసీ తానాజీ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శివాజీ రావు హాజరయ్యారు. వీరితో పాటు సర్పంచ్‌లు లక్ష్మణ్, సుధాకర్, ఉపసర్పంచ్‌లు గణేష్, తుకారం, చందా, మాజీ సర్పంచ్‌లు ఫారుక్, మల్లెబోయిన నారాయణ, మాజీ ఉపసర్పంచ్ కొమ్ముల రమేష్, మాజీ వైస్ చైర్మన్ రెడ్డి రాజులు, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ముస్తఫా, మాజీ డైరెక్టర్ డోల్లు సాయిలు తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,



గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కొత్త పాలకవర్గం పనిచేయాలని సభికులు ఆకాంక్షించారు.

## ఆలయ మార్గం పునరుద్ధరణ

### సర్పంచ్ బండి ప్రవీణ్





**రామారెడ్డి డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)**

రామరెడ్డి గ్రామంలోని అతి పురాతమైన దేవాలయం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం (దేవరాల్లు) వైకుంఠ ఏకాదశి సందరరేగా ప్రజల సౌకర్యార్థం రోడ్ మార్గం బాగులేనందున శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం పాలకం వర్గం గ్రామ పెద్దలు వారు గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్ కి అలాగే మూడో వార్డు సభ్యుడైన పిప్పరి లింబాద్రి కి విన్నవించగా వెంటనే స్పందించి రోడ్డు బాగు చేయుటకు పది ట్రాక్టర్ల మొరం పోయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో సర్పంచ్ కు మరియు వార్డ్ మెంబర్ లింబాద్రి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండబోయిన సిద్ధిరాములు, బోదాసు పెద్ద రాజయ్య, నామాల శ్రీకాంత్, లక్కాకుల రవి, తూర్పు గంగ ప్రసాద్, దేవ రవి, బొంపల్లి నరేష్, కొట్టలపల్లి స్వామి తోట రాములు, బోదాసు నర్సింలు, కామారెడ్డి నరేష్ పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచులకు సన్మానం

**నాగిరెడ్డిపేట్, డిసెంబర్26(ప్రజాజ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ గ్రామాలనుంచి ముదిరాజ్ వర్గం నుంచి గెలుపొందిన సర్పంచ్,ఉపసర్పంచ్ లకు శు క్రవారం జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విఠల్ మాట్లాడుతూ నాగిరెడ్డిపేట్ మండలంలో 06 సర్పంచ్ స్థానాలు,10 ఉపసర్పంచ్ స్థానాలు ముదిరాజ్ నాయకులు కైవసం చేసుకోవడం రాజకీయంగా ఒక మెట్టు ఎక్కడమే అని ఇది చాలా గొప్ప విషయం అని అన్నారు. అలాగే రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూడా తమదైన శైలిలో అడుగులు వేసి భారీ స్థానాలు కైవసం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట కార్యదర్శి సాయిబాబా ముదిరాజ్,ముదిరాజ్ సంఘం మాజీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్ధయ్య ముదిరాజ్, నాయకులు కిష్టయ్య,దుర్గేష్, బాలయ్య, సాయిలు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**రామారెడ్డి డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

ఒడ్డేర సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యుల కు ఘనంగా సన్మానం శుక్రవారం నిర్వహించారు.

రామారెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ హన్మోయ్యోల్ల నవీన్, 3వ వార్డు సభ్యులు పిప్పరి లింబాద్రి, 8వ వార్డు సభ్యులు చింతకుంట భాస్కర్,లకు ఒడ్డేర సంఘం పాలక వర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో మహిళలు, సంఘ సభ్యులు, యువకులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.ఇదే సందరరేగా కాలనిలో రోడ్డు మధ్యలో చెడిపోవడంతో దానిని సర్పంచ్ ధృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి వెంటనే బాగుచేస్తనని చెప్పడం జరిగింది. కాలని వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## రోడ్డు మార్గం పునరుద్ధరణ



**రామారెడ్డి డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

గ్రామంలో నూతన పాలకవర్గం కొలువుదీరిన పిదప అభివృద్ధి పనులు ప్రారంభం జరిగాయి.రామారెడ్డి మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ రోడ్డు మార్గం ప్రజలకు ఇబ్బందిగా ఉందని వార్డు నెంబర్ కోట్ల ప్రియాంక సాయిబాబా తక్షణమే స్పందించి నాలుగో వార్డ్ లో మొరం పోయించి రోడ్డు బాగా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నేడు కాలభైరవ స్వామి హుండీ లెక్కింపు

**రామారెడ్డి డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి వారి హుండీ లెక్కింపును నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వాహణాధికారి ప్రభు రాంచంద్రం శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



# జెడ్ పి టి సి-ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం







## సుద్దులం నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే భూపతి రెడ్డి సన్మానం

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 26 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ వద్ద ఉన్న తన క్యాంప్ కార్యాలయంలో డిచ్పల్లి మండలం సుద్దులం గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన వార్డ్ మెంబర్లను ఎమ్మెల్యే శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా డిచ్పల్లి మండలం సుద్దులం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సురేందర్ రెడ్డి ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా గెలుపొందిన వార్డ్ మెంబర్లకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.

ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ, గెలుపొందిన వార్డ్ మెంబర్లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి గ్రామ సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని అన్నారు.

రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, మరో ఐదేళ్లు అధికారంలో ఉండేలా కష్టపడాలని కార్యకర్తలకు సూచించారు.అలాగే ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు నిరాశ చెందకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల ఆదరణ పొందిందని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సుద్దులం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నర్సాగౌడ్, బాలక ృష?, అనిల్, ఉపసర్పంచ్ నరేష్, వార్డ్ మెంబర్లు దొడ లక్ష్మి, లక్కం మనోజ్ రెడ్డి, హారిక, సంతోష్ రెడ్డి, భూషణ్ రెడ్డి, వాల్గొట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన సాటాపూర్ వార్డ్ మెంబర్.



**రెంజల్, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామ తొమ్మిదవ వార్డు మెంబర్ ఆసియ బేగం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆమెకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజి రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లే ఆఫ్‌కు పదేళ్లు.. పరిష్కారం కాని బోధన్ షుగర్ కార్మికుల సమస్యలు.




బోధన్ డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)

బోధన్ దక్కన్ షుగర్ ఫ్యాక్టరీకి అక్రమంగా లే ఆఫ్ ప్రకటించి నేటికి పదేళ్లు పూర్తయినా కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద షుగర్ ఫ్యాక్టరీగా పేరుగాంచిన బోధన్ ఫ్యాక్టరీని అప్పుల పేరుతో ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లడం వల్ల వేలాది మంది కార్మికులు ఉపాధిని కోల్పోయారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజుల్లో ఫ్యాక్టరీని పునఃప్రారంభిస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే 2015 డిసెంబర్ 23న అర్ధరాత్రి లే ఆఫ్ విధించారని విమర్శించారు. ఫ్యాక్టరీ కొనసాగించాలని కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా బోధన్ షుగర్ ఫ్యాక్టరీని పూర్వ వైభవంతో పునఃప్రారంభించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ నాయకులు శ్రీపతి మల్లేష్, కాశ రవి, ఎల్. గంగాధర్, సిద్ధ పోశెట్టి పాల్గొన్నారు.

## బోధన్‌లో కాగడాల ర్యాలీ

**బోధన్ డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాగడాల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పెద్ద హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కొత్త బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మారణహోమాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద బంగ్లాదేశ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ లో మైనారిటీగా ఉన్న హిందువుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అక్కడి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పీ, బజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి

## భాజపా పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపి కిషన్. ఏసీపీకి బీజేపీ నాయకుల వినతిపత్రం.



**బోధన్ డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)**

ఇసుక ట్రాక్టర్లు, ఆటోల అతివేగం వల్ల ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని బోధన్ పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం భాజపా బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏసీపీ శ్రీనివాస్‌ను కలిసి అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా బీజేపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ మాట్లాడుతూ, బోధన్ పట్టణ పరిసర గ్రామాలైన కల్దుర్కి, సిద్దాపూర్, ఖండ్గావ్, హున్సా, మందర్న ప్రాంతాల నుంచి నెంబర్ ప్లేట్‌లు లేని ట్రాక్టర్లు, ఆటోల ద్వారా అధిక ఇసుక లోడుతో అక్రమ రవాణా కొనసాగుతోందని ఆరోపించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లతో ఉదయం 5 గంటల నుంచే ఇసుక రవాణా జరుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పేర్కొన్నారు. గత వారం రోజుల వ్యవధిలో సాలురా కల్దుర్కి మార్గంలో ఇసుక అక్రమ రవాణా అతివేగం కారణంగా రెండు నిండు ప్రాణాలు బలయ్యాయని తెలిపారు. ఈ ఘటనలపై డివిజన్ పరిధిలోని రెవెన్యూ, రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. లేని యెడల ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ద ృష్టికి తీసుకెళ్లి ప్రజలకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు మీర్జాపురం అరవింద్, రాజులదేవి పవన్ కుమార్, సీనియర్ నాయకులు హన్మండ్లు చారి, కందికట్ల వాసు, పెరక వెంకటేష్, గుంత గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు గాదె సందీప్, కార్యదర్శులు గంగుల శ్రీకాంత్, శివరాజ్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఏనుగంటి గౌతం గౌడ్, నాయకులు బొడ్డు సురేష్, మల్లారం దత్తు, కిరణ్, ప్రకాష్, శ్రీను, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మానం

**నాగిరెడ్డిపేట్, డిసెంబర్26(ప్రజాజ్యోతి):**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలి వర్గం నుంచి గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులకు నాగిరెడ్డిపేట్ మండల పద్మశాలి సంఘం నుంచి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మల్లేషం మాట్లాడుతూ నూతనంగా గెలుపొందిన సర్పంచులు గ్రామ అభివ ృద్ధికి క ృషి చేసి ప్రజల మెప్పును పొందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి మంత్రి ఆంజనేయులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వారణాసి లో తెలంగాణ కళా వైభవం... పేరిణి సతీష్ బృందం అద్భుత ప్రదర్శన



**బోధన్ డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)**

కాశీ మ్యూజిక్ అండ్ డాన్స్ ఉత్సవ్ 2025 లో  భాగంగా, శ్రీ సాయి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్రం, నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ పేరిణి నాట్యకారుడు పేరిణి సతీష్,  అతని బ ృందం ప్రదర్శించిన అదుతేమైన న ృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సతీష్ బ ృందం పేరిణి నాట్యం శివయ్య సేవలో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. తెలంగాణ రాష్ట్ర సంస్క ృతి, కళా వైభవాన్ని ప్రతిబింబిస్తూ, కళాకారులు ప్రదర్శించిన వీరన ృత్యం పేరిణి భక్తజనాన్ని భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. చారిత్రక ప్రాధాన్యత కలిగిన పేరిణి నాట్యాన్ని వారణాసి లో వేదికపై ప్రదర్శించడం పట్ల భక్తులు, కళాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. సందరరేగా కాశీ మ్యూజిక్ అండ్ డాన్స్ ఉత్సవ్ 2025 లో భాగంగా నిర్వహించిన ఈ సాంస్క ృతిక కార్యక్రమంలో నిజామాబాద్, ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామం నుండి వచ్చిన పేరిణి సతీష్ బ ృందం ప్రదర్శన, తెలంగాణ కళకు దక్కిన గౌరవంగా నిలిచింది.శ్రీ సాయి నటరాజ ఆర్ట్స్ అకాడమీ, ఆర్టిస్ట్ ఫ్యాక్టరీ వైజాగ్ సభ్యులు  ప్రదర్శనను ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందరరేగా శ్రీ సాయి నటరాజ ఆర్ట్స్ అకాడమీ సభ్యులు మాట్లాడుతూ కాశీ మ్యూజిక్ అండ్ డాన్స్ ఉత్సవ్ భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాంతాల కళాకారులను, సంస్కృతులను ప్రోత్సహిస్తున్నామని, పేరిణి సతీష్ బ ృందం ప్రదర్శన కళాత్మకంగా, ఆధ్యాత్మికంగా అత్యంత వైభవంగా జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ నుండి వచ్చి, వారణాసి లో శివయ్య చెంత తమ కళను ప్రదర్శించిన సతీష్ బ ృందానికి ఆలయ అధికారులు, స్థానిక ప్రముఖులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ మేరకు వారిని శాలువాలతో మెమోంటోలతో సత్కరించారు.



# డాక్టర్ లేక అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ఆటోలో జిల్లా ఆస్పత్రికి తరలింపు



**దామరగిద్ద డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):**

గతంలో రెండు సార్లు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన ప్రజాజ్యోతి రిపోర్టర్ సంతోష్‌కు శుక్రవారం అనారోగ్యం మళ్లీ తీవ్రమైంది. ఇంటి పక్కన నివసించే నానమ్మ మృతిచెందడంతో అంత్యక్రియల ఏర్పాట్లలో పాల్గొంటున్న సమయంలో ఒక్కసారిగా ఆయాసం వచ్చి పిరాలసిస్ లక్షణాలు కనిపించడంతో కింద పడిపోయారు. తక్షణ చికిత్స కోసం స్థానికులు దగ్గరలోని పీహెచ్‌సీకి తరలించగా అక్కడ విధుల్లో డాక్టర్ లేకపోవడం గమనార్హం. ఆపై జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా, కనీసం అంబులెన్స్ కూడా అందుబాటులో లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దిక్కుతోచని పరిస్థితిలో ఆటోలోనే సంతోష్‌ను జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు చికిత్స అందించారు. ప్రాథమిక వైద్య కేంద్రాల్లో డాక్టర్లు అత్యవసర అంబులెన్స్‌లు అందుబాటులో లేకపోవడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లేనని స్థానికులు మండిపడుతున్నారు.

# కిడ్నీ మార్పిడి పేరిట లక్ష వసూలు

## విశాఖలో బెజవాడ వాసి అరెస్టు.. అతడిపై ఇప్పటివరకూ 33 కేసులు

**మహారాణిపేట(విశాఖపట్నం) డిసెంబరు 26:**

వైద్యుడినంటూ కిడ్నీ బాధితుడి కుటుంబాన్ని మోసగించిన వ్యక్తిని విశాఖ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ మణికంఠ చందోలు కథనం మేరకు.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మోక్షిత్ రామ్(5)కు కిడ్నీ సమస్య తలెత్తింది. కిడ్నీ మార్పిడి చేయాలని వైద్యులు సూచించడంతో తల్లిదండ్రులు ఆర్థిక సహాయం కోరుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో పత్రికా ప్రకటన ఇచ్చారు. విజయవాడ కరకట్ట ప్రాంతానికి ఇమంది జ్యోతి శివశ్రీ(37) ఆ ప్రకటన చదివి, అందులో ఉన్న నంబర్‌కు ఫోన్‌చేసి బాలుడి తండ్రి రామ్‌జీతో మాటలు కలిపాడు. వైద్యశాఖ నుంచి మాట్లాడుతున్నామని, అబ్బాయికి ఉచితంగా కిడ్నీ మార్పిడి చికిత్స చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని నమ్మబలికాడు. అనంతరం మరో నంబరు నుంచి ఫోన్‌చేసి కేజీహెచ్ నుంచి డాక్టర్ నరసింహాన్ని మాట్లాడుతున్నానని, ప్రభుత్వం నుంచి తమకు సమాచారం వచ్చిందని, బాలుడిని తీసుకురావాలని చెప్పాడు. కేజీహెచ్‌కు వెళ్లిన బాలుడి తల్లిదండ్రులను కలిసి, డాక్టర్ ప్రవీణ్‌గా పరిచయం చేసుకున్నాడు. రిపోర్టులు పరిశీలించి సాయంత్రంలోగా రూ.లక్ష సిద్ధం చేసుకోవాలని, వెంటనే శస్త్రచికిత్స చేద్దామని చెప్పాడు. వారివద్ద నుంచి రూ.లక్ష తీసుకుని ఉడాయించాడు. బాధితులు ఆస్పత్రిలో ఆరా తీశారు. ఆ పేరుతో డాక్టర్ ఎవరూ లేరని తేలడంతో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు శుక్రవారం జ్యోతి శివశ్రీని అరెస్టు చేశారు. చీటింగ్, దొంగతనాలకు సంబంధించి అతనిపై 33 కేసులు ఉన్నాయని డీసీపీ వెల్లడించారు. అతడు బీటెక్ చదివినట్టు పోలీసులు చెబుతున్నారు.



# ఛలో హైదరాబాద్.

**సుందరయ్య విజ్ఞాన కేంద్ర సదస్సు ను విజయవంతం చెయ్యాలి. సిపిఐ మాస్ లైన్ (ఎంల్) మండల కార్యదర్శి. నసీర్.**

**రెంజల్, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):**

రెంజల్ మండలం నీలా సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ రెంజల్ మండలం కార్యదర్శి ఎస్.కె నషీర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో ఏర్పడి వంద సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందరరేగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే శతా వార్షికోత్సవ కార్యక్రమానికి అధిక జనం రావాలని పిలుపునిచ్చారు. అభాగ్యుల కోసం ఏర్పడిన పార్టీ సిపిఐ (ఎంఎల్) పార్టీ అని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ తొలి నాళ్లలో రాజులకు,  రాజరిక వ్యవస్థలకు,  బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా జాతీయ ఉద్యమంలో పాల్గొన్న కమ్యూనిస్టు  జాతీయత భావాలలో ఉద్యమాలు నిర్వహించిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ  రహితంగా పోరాటంలో వేలాది గ్రామాలకు విముక్తి చేసి లక్షల ఎకరాల భూములు ప్రజలు కు పంచిపెట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దని  తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలం నుండి ప్రతి ఒక్కరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

